
సాక్షి ఒడిశా

ఆదివారం । 7 । ఏప్రిల్ । 2024

I



శ్రీమందిరం ఆదాయం లెక్కింపు

నగదు రూ.5,59,705

బంగారం 1 గ్రాము 600 మిల్లీ గ్రాములు

వెండి 145 గ్రాముల 600 మిల్లీ గ్రాములు


– భువనేశ్వర్/పూరీ



ఎన్టీపీసీ కర్మాగారంలో అగ్ని ప్రమాదం

అంగుల్ జిల్లా తాల్చేర్ కనిహా వద్దనున్న నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) కర్మాగారంలో శనివారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది.

– IIలో▸



ఇఫ్తార్	సెహరి
ఆది	సోమ
6.08	4.20

రంజాన్ వేళలు

న్యూస్‌రీల్

ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష



స్ట్రాంగ్ రూం ఏర్పాట్లు పరిశీలిస్తున్న సీఎస్ ప్రదీప్ కుమార్

జయపురం: పట్టణంలో ఎన్నికల ఏర్పాట్లను సీఎస్ ప్రదీప్ కుమార్ జెన శనివారం సమీక్షించారు. విక్రమదేవ్ విశ్వ విద్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను ఆయన సందర్శించి అచ్చట జరిగిన ఏర్పాటుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాయిక సాహి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఆయనతో పాటు కృషి, కృషక కల్యాణ విభాగ ప్రధాన కార్యదర్శి అరవింద పాఢీ, దక్షిణ, పశ్చిమ పోలీసు డీఐజీ చరణ్‌సింగ్ మీన, కొరాపుట్ జిల్లా కలెక్టర్ కీర్తి వాసన్, సబ్ కలెక్టర్ ప్రభాత్ కుమార్ పారిడ, సబ్ డివిజన్ పోలీసు అధికారి అంకిత కుమార్ వర్మ, తహసీల్దార్ మోనాలిస ఆచార్య, అదనపు కలెక్టర్ బాలాజీ ప్రసాద్ బ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు



ఘటన స్థలంలో క్షతగాత్రులు

జయపురం: లమతాపుట్ సమితి గున్నయ్యపడ గ్రామ సమీప శివ మందిర కూడలి వద్ద శుక్రవారం సాయంత్రం జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనటంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది. ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను స్థానికులు 108 అంబులెన్స్‌లో లమతాపుట్ కమ్యూనిటీ హాస్పిటల్‌కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే.. బాలెల్ పంచాయతీ పరిధి పాలమ్ గ్రామానికి చెందిన మహేంద్ర కిరసాని, ఇద్దరు మహిళలు తులు కిరసాని, మంగుళు కిరసానిలు ఒక బైక్‌పై బ్యాంక్ పని మీద మాచ్‌ఖండ్ వచ్చారు. అనంతరం వారి పని ముగియడంతో తిరిగి గ్రామానికి వెళ్తున్నారు. అదే సమయంలో బొయిపరిగుడ సమితి ఖతిగుడ గ్రామానికి చెందిన లోకనాథ్ గదబ అటువైపు వస్తుండగా గున్నయిపడ గ్రామం శివ మందిరం కూడలి వద్ద ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నారు. ప్రమాదంలో మహేంద్ర కిరసానితో పాటు ఇద్దరు మహిళలు, లోకనాథ్‌లు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వారిని ఆస్పత్రికి తరలించారు.

నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న నూతన అధ్యక్షుడు త్రినాథ్ సింగ్‌లాల్

జయపురం: జిల్లా బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు శుక్రవారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా కోర్టు జయపురం ప్రాంగణంలో ఎన్నికల ప్రధాన అధికారి, ప్రభుత్వ న్యాయవాది శౌశానంద మిశ్ర కొత్తగా ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన అధ్యక్షుడు త్రినాథ్ సింగ్‌లాల్, కార్యదర్శి మహేంద్ర అధికారి, ఉపాధ్యక్షుడు సత్యబ్రత పాఢీ, సహాయ కార్యదర్శి సన్యాసిరావు, సహాయ కార్యదర్శి అరుణ కుమార్ ఖొడగరాయ్, గ్రంథాలయ కార్యదర్శి గౌరీచరణ్ దేవశర్మ, కార్యదర్శి కాళీప్రసాద్ పురోహిత్, కోశాధికారి సహదేవ్ పట్నాయక్, కార్యవర్గ సభ్యులు భోలానాథ్ పట్నాయక్, డి.శేషగిరిరావు, రాజేష్ కుమార్ త్రిపాఠి, రేఖా బాయి, రోజిమేరి నాయిక్, సచిన్ కుమార్ పాఢీ, తరణి పాణిగ్రాహి తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమాన్ని ఎన్నికల అధికారులు పర్యవేక్షించారు.

ఆచితూచి..!

- టిక్కెట్ల కేటాయింపులో సీఎం నవీన్ మార్క్
- విపక్షాల ఎత్తులకు పైఎత్తు
- మూడో జాబితాలో ఆసక్తికర పరిణామాలు



భువనేశ్వర్: త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికలకు బిజూ జనతా దళ్ పలు ఆసక్తికరమైన ప్రణాళికలతో అభ్యర్థులను ఖరారు చేస్తోంది. ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సమయస్ఫూర్తితో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. విపక్షాల ఎత్తులకు పైఎత్తు వేస్తూ అంచెలంచెలుగా అభ్యర్థులను ప్రకటిస్తున్నారు. దీంతో పోలింగ్‌కు ముందే బీజేడీ వ్యూహం చర్చనీయాంశమవుతోంది. శుక్రవారం విడుదల చేసిన ఎమ్మెల్యే అభ్యర్థుల మూడో జాబితాలో ఇటువంటి పలు ఆసక్తికర విషయాలు చోటుచేసుకున్నాయి. ఇటీవల విడుదల చేసిన తొలి 2 జాబితాలతో మూడో జాబితాకు ఏమాత్రం పోలిక లేకపోవడం విశేషం. సమగ్రంగా సమీక్షిస్తే దీటైన యోధులను మూడో విడతలో బరిలోకి దింపినట్లు స్పష్టమవుతోంది.

ప్రత్యర్థులకు టిక్కెట్లు

మూడో జాబితాలో సాలేపూర్ నియోజకవర్గం నుంచి అభ్యర్థిని ఖరారు చేశారు. ఈ నియోజకవర్గం నుంచి లోగడ హోరాహోరీగా తలపడిన ఇద్దరు నాయకుల పేర్లు ఈ జాబితాలో చోటుచేసుకోవడం విశేషం. వీరే ప్రకాష్ బెహెరా, ప్రశాంత్ బెహెరాలు. వీరిరువురు సాలేపూర్ శాసనసభ స్థానం నుంచి 2014, 2019లో 2 సార్లు ప్రత్యర్థులుగా పోటీ చేశారు. ప్రకాష్ బెహెరా 2014లో కాంగ్రెస్ నుంచి, ప్రశాంత్ బెహెరా 2019లో బీజేడీ నుంచి సాలేపూర్ నియోజకవర్గంలో గెలిచారు. ఇటీవల ప్రకాష్ బెహరా బీజేడీలో చేరారు. దీంతో బిజూ జనతా దళ్ ఈసారి బారాబటి – కటక్ నియోజకవర్గం నుంచి ప్రకాష్ బెహెరాను పోటీలో నిలబెట్టింది. గత ఎన్నికల్లో సాలేపూర్ నుంచి విజేతగా నిలిచిన ప్రశాంత్ బెహెరాను మరలా అదే స్థానం నుంచి పోటీకి ఖరారు చేయడం వ్యూహాత్మకం.



వ్యూహ రచనలో నిమగ్నమైన సీఎం నవీన్ పట్నాయక్

మరోసారి శారదా నాయక్‌కు టిక్కెట్టు

ఉక్కు నగరం రౌర్కెలా నుంచి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శారదా నాయక్‌కు బీజేడీ అభ్యర్థిగా ప్రకటించింది. ఆయన రౌర్కెలా నుంచి 2004, 2009, 2019లో 3 సార్లు ఎన్నికయ్యారు. రాష్ట్ర రాజకీయాల్లో అనుభవజ్ఞుడుగా పేరొందారు. అలాగే చిత్తశుద్ధి, అంకితభావం ప్రామాణికంగా బాలాసోర్ అసెంబ్లీ స్థానం నుంచి స్వరూప్ దాస్‌ని బీజేడీ అభ్యర్థిగా ప్రకటించింది.



ప్రకాష్ బెహెరా



ప్రశాంత బెహెరా



అరబింద ధాలి



శారదా ప్రసాద్ నాయక్

స్వతంత్ర అనుభవం

బీజేడీ తాజా జాబితాలో స్వతంత్ర అనుభవం ప్రామాణికంగా మరో వ్యక్తికి అభ్యర్థిత్వం ఖరారు చేశారు. జయదేవ్ స్థానం నుంచి నవ కిషోర్ మల్లిక్ గత 2019 ఎన్నికల్లో ఇక్కడ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. ఈ పోటీలో ఆయన 44,300 ఓట్లతో బీజేడీకి చెందిన విజేత అభ్యర్థి అరబింద ధాలీకి సమీప ప్రత్యర్థిగా నిలిచి సత్తా చాటుకున్నాడు. ఈసారి జరగనున్న ఎన్నికలు చేరువయ్యే సరికి జయదేవ్ నియోజకవర్గం ముఖచిత్రం మారింది. బీజేడీ సిట్టింగ్ ఎమ్మెల్యే అరబింద ధాలీ ఇటీవల భారతీయ జనతా పార్టీలో చేరారు. దీంతో ఆ పార్టీ ఆయనకు జయదేవ్ నియోజకవర్గం నుంచి టిక్కెట్టు ఖరారు చేసింది. ఈ పరిస్థితిని సమీక్షించి గత ఎన్నికల్లో తమ అభ్యర్థికి ధీటైన అభ్యర్థిగా నిలిచిన నవ కిషోర్ మల్లిక్‌ని బీజేడీ రంగంలోకి దింపింది. ఈసారి బీజేడీ బలంతో నవ కిషోర్ మల్లిక్ విజయం సాధిస్తాడని విశ్వసిస్తోంది. అలాగే జార్జ్ టిర్కీ కుమారుడు రోహిత్ జోసెఫ్ టిర్కీ బీరామిత్రపూర్ స్థానం నుంచి పోటీ చేయనున్నారు. బీజేడీ తాజాగా విడుదల చేసిన జాబితాలో ఆయన పేరు చోటు చేసుకుంది. జార్జ్ టిర్కీ సుందరగడ్ జిల్లాలో పేరొందిన ప్రచారకర్త. గత కొన్ని సంవత్సరాలుగా ఆయన జిల్లావ్యాప్తంగా అభ్యర్థుల తరఫున ప్రచారం చేయడంలో ప్రముఖుల మన్ననలు పొందాడు. ఈసారి సాక్షాత్తు ఆయన కుమారుడు రోహిత్ జోసెఫ్ టిర్కీకి బిజూ జనతా దళ్ పట్టం గట్టి బరిలో ప్రత్యక్ష పోరుకు దింపింది. తండ్రి ప్రచార చాతుర్యం విజయ సోపానంగా బీజేడీ ప్రామాణికంగా పరిగణించినట్లు తెలుస్తోంది.

రాజకీయ మైదానంలో గోల్ కొట్టేనా..!

- ప్రత్యక్ష రాజకీయాల్లోకి హాకీ క్రీడాకారులు



దిలీప్ టిర్కీ



ప్రబోధ్ టిర్కీ

భువనేశ్వర్: రాష్ట్రంలోని ప్రముఖ క్రీడాకారులు ప్రత్యక్ష ఎన్నికల పోరుకు సిద్ధమయ్యారు. భారత హాకీ జట్టుకు సారథులుగా వ్యవహరించిన ఇరువురు హాకీ తారలు ఈసారి బరిలోకి దిగుతున్నారు. వీరిలో ఒకరు పార్లమెంట్‌కు, మరొకరు రాష్ట్ర శాసనసభకు పోటీ చేయనున్నారు. క్రీడా రంగం నుంచి ప్రత్యక్ష రాజకీయ రంగంలో తలపడుతున్న వీరివురి భవిష్యతు ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే.

హాకీ నుంచి రాజకీయాల్లోకి...

దిలీప్ టిర్కీ, ప్రబోధ్ టిర్కీలు హాకీ క్రీడ నుంచి రిటైర్ అయ్యాక క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఇద్దరు అభ్యర్థులు ఒకరిపై ఒకరు నేరుగా పోటీ చేయనప్పటికీ, రెండు వేర్వేరు పార్టీల నుంచి వేర్వేరు పదవుల కోసం పోటీకి టిక్కెట్లు సాధించారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు బిజూ జనతా దళ్ నుంచి మాజీ రాజ్యసభ సభ్యుడు, పద్మశ్రీ దిలీప్ టిర్కీ టికెట్ పొందగా, కాంగ్రెస్ తరఫున ప్రబోధ్ టిర్కీ రాష్ట్ర శాసనసభకు పోటీ చేస్తున్నారు. దిలీప్ టిర్కీ సుందర్‌గఢ్ లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి, మాజీ కేంద్రమంత్రి జుయల్ ఓరమ్‌పై పోటీ చేస్తున్నారు. అంతకుముందు బీజేడీ దిలీప్‌ని రాజ్యసభకు పంపింది. జుయల్ ఓరమ్ 2019లో సుందరగడ్ స్థానం నుంచి గెలిపొందారు. 2014లో అర్జున్ అవార్డు గ్రహీత దిలీప్ టిర్కీ ఆయన చేతిలో ఓడిపోయారు. ఈసారి ఇద్దరూ ఒకరిపై ఒకరు పోటీ పడేందుకు సిద్ధమయ్యారు. మరోవైపు తొలాసారా శాసనసభ నియోజకవర్గం నుంచి ప్రబోధ్ టిర్కీ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఈ ఇద్దరు హాకీ తారలు రాజకీయంగా ప్రత్యర్థులే అయినా.. ఇద్దరూ పరోక్షంగా ఒకరిపై ఒకరు ప్రశంసలు కురిపించుకుంటూ క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిస్తున్నారు. ప్రబోధ్ దిలీప్‌ని తన అన్నగా చెప్పుకుంటున్నాడు. హాకీ క్రీడా రంగంలో దేశానికి కీర్తి ప్రతిష్టలు సాధించడంలో వీరి కృషి అనన్యం. తొలాసారా నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా భావి కార్యాచరణ కొనసాగించేందుకు ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రబోధ్ టిర్కీ తెలిపాడు. ఏస్ మిడ్‌ఫీల్డర్ అయిన ప్రబోధ్ టిర్కీ భారత పురుషుల హాకీ జట్టుకు సారథ్యం వహించాడు. హాకీ క్రీడా రంగంలో దిలీప్ టిర్కీని తన రోల్ మోడల్‌గా పేర్కొన్నాడు. చెలిమి భావంతో పోటీ తీవ్రతని నియంత్రించుకుని, ఎవరి దారిలో వారుగా విజేతలు కావాలనే దృక్పథాన్ని ప్రేరేపించుకుంటూ ప్రబోధ్ టిర్కీలు ఆరోగ్యవంతమైన పోటీ వాతావరణం కోసం ఉవ్విళ్లూరుతున్నారు.



బోల్తాపడిన పికప్ వ్యాన్

ఘోరం..!

- దొండనచో దీక్షాధారుల వ్యాన్ బోల్తా
- ఇద్దరు భక్తులు మృతి
- 15 మందికి గాయాలు

బరంపురం: పుల్బణి–బరంపురం మధ్య 59వ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దొండనచో దీక్షాధారులు ప్రయాణిస్తున్న వ్యాన్ బోల్తా పడడంతో ఇద్దరు భక్తులు మృతి చెందగా, మరో 15 మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న హింజికాట్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని గాయాలపాలైన దీక్షాధారులను ఆస్పత్రికి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. శనివారం ఉదయం 4 గంటల సమయంలో బరంపురం నగరంలో దొండనచొ ముగించుకొని తిరిగి వ్యాన్‌లో దీక్షాధారులు హింజికాట్ పయనమయ్యారు. ఆ సమయంలో వ్యాన్ అదుపుతప్పి బోల్తాపడడంతో ప్రమాదం సంభవించింది. దీంతో రహదారి రక్తసిక్తమయ్యింది. గాయపడినవారిని చికిత్స కోసం అంబులెన్స్ సాయంతో బరంపురం ఎంకేసీజీ మెడికల్ ఆస్పత్రికి తరలించారు. మృతి చెందినవారు సురడాకి చెందిన సన్యాసి నాయక్, ప్రదీప్ నాయక్‌లుగా గుర్తించారు. పోస్టుమార్టం కోసం మృతదేహాలను ఎంకేసీజీకి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



చెల్లాచెదురుగా పడివున్న సామగ్రి



విషాదంలో మునిగిపోయిన దీక్షధారులు

పాండియన్‌తో ఎమ్మెల్యే పద్మిణీ భేటీ



వీకే పాండియన్‌తో ఎమ్మెల్యే పద్మిణీ దియాన్ తదితరులు

జయపురం: కోట్‌పాడ్ ఎమ్మెల్యే పద్మిణీ దియాన్ భువనేశ్వర్‌లోని సీఎం నవీన్ పట్నాయక్ నివాసంలో రాష్ట్ర 5టీ చైర్మన్ వీకే పాండియన్‌తో శుక్రవారం భేటీ అయ్యారు. ఆమెతో పాటు కొరాపుట్ జిల్లా పరిషత్ సభ్యుడు ప్రసాద్ బిడిక, బొరిగుమ్మ సమితి నాయకుడు నరేంద్ర బిశాయిలు ఉన్నారు. 2019 ఎన్నికల్లో మొదటిసారి కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించి, బీజేడీ అభ్యర్థిగా విజయం సాధించిన పద్మిణీ దియాన్‌కు సీఎం నవీన్ పట్నాయక్ మంత్రి పదవి కట్టబెట్టారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన చంద్రశేఖర మఝిపై ఆమె 2,621 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. అయితే రెండేళ్ల తర్వాత ఆమెను మంత్రి పదవి నుంచి తొలగించారు. అనంతరం 2022లో పంచాయతీ ఎన్నికలకు ముందు చంద్రశేఖర మఝి కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీజేడీలో చేరారు. దీంతో అతడికి కొరాపుట్ జిల్లా ఎస్డీసీ చైర్మన్ పదవి అప్పగించారు. అప్పటి నుంచే తనకు ఎమ్మెల్యే టిక్కెట్టు లభిస్తుందని చంద్రశేఖర్ మఝి ఆశించారు. ఆయన అనుకున్నట్లుగానే సీఎం నవీన్ పట్నాయక్ ఆయనకు ఇటీవల టిక్కెట్టు కేటాయించారు.

టిక్కెట్టు రాకపోవడంతో నిరాశ

చంద్రశేఖర్ మఝికి టిక్కెట్టు కేటాయించడంతో కలత చెందిన ఎమ్మెల్యే పద్మిణీ దియాన్ పార్టీలో తన ఉనికిని కాపాడుకోవడానికి పాండియన్‌ను కలిసినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా తాను పార్టీ కోసం పని చేస్తానని ఆమె తెలిపినట్లు సమాచారం. అయితే మరోవైపు జిల్లా, రాష్ట్ర బీజేపీ నేతలు పద్మిణీ దియాన్‌తో మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం. బీజేపీలో చేరితే టిక్కెట్టు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు వదంతులు వినిపిస్తున్నాయి. దీనికోసమే బీజేపీ కోట్‌పాడ్ అభ్యర్థిని ఇంకా ప్రకటించలేదన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అయితే ఆమె ఎటువంటి నిర్ణయం తీసుకుంటారోనని స్థానికులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

బొరిగుమ్మ అభివృద్ధికి కృషి

- కాంగ్రెస్ ఎమ్మెల్యే తారాప్రసాద్



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే తారాప్రసాద్ తదితరులు

జయపురం: గత పదేళ్లలో బొరిగుమ్మ అభివృద్ధికి విశేషంగా కృషి చేసినట్లు కాంగ్రెస్ ఎమ్మెల్యే తారా ప్రసాద్ బాహిణీపతి తెలియజేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి బొరిగుమ్మలో ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఆయనకు స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో నాటుసారాను అరికట్టేందుకు, గూండాయి జాన్ని అణిచివేసేందుకు చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ప్రజా సమస్యలను పార్లమెంట్‌లో లేవనెత్తుతున్న ఎంపీ సప్తగిరి ఉల్కా, తనను మరోసారి హస్తం గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచారం ప్రారంభానికి ముందు స్థానిక బాబా భైరవ మందిరానికి వెళ్లి పూజలు చేశారు. బొరిగుమ్మ దాసరి వీధి వరకు ప్రచారం సాగింది. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ సామంతరాయ్, పీసీసీ సభ్యుడు రామచంద్ర పాఢీ తదితరులు పాల్గొన్నారు.

వేసవి తాపంపై అప్రమత్తత



సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ స్మృతి రంజన్ ప్రధాన్

- పట్టణంలో చలివేంద్రాల ఏర్పాటుకు చర్యలు

పర్లాకిమిడి: రాష్ట్రంలో ఎండలు పెరగడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. దీనిలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ స్మృతి రంజన్ ప్రధాన్ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని శనివారం నిర్వహించారు. రానున్న రోజుల్లో వేసవి తాపం పెరగనున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆస్పత్రిల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు స్టాక్ ఉంచాలని సీడీఎంవో డా.ప్రదీప్ కుమార్ పాత్రోకు ఆదేశించారు. పర్లాకిమిడి పురపాలక పరిధి, కాశీనగర్ ఎన్ఏసీ మెయిన్ రోడ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు ఉదయం 6.30 గంటల నుంచి 10.30 గంటల వరకు, అంగన్‌వాడీ కేంద్రాలు ఉదయం 6.30 గంటల నుంచి 9.30 గంటల వరకు మాత్రమే తెరిచి ఉంచాలని స్పష్టం చేశారు. వడగాల్పులతో మృతి చెందినవారి వివరాలు వెంటనే ఎమర్జెన్సీ శాఖ సకాలంలో కలెక్టరేట్‌కు అందజేయాలన్నారు. అలాగే సక్రమంగా తాగునీరు సరఫరా చేయాలని, విద్యుత్ కోతలు నివారించాలని పేర్కొన్నారు. సమావేశంలో ఏడీఎం బీరేంద్ర కుమార్ దాస్, జిల్లా ముఖ్యకార్యనిర్వాహణ అధికారి డా.గుణనిధి నాయక్, సబ్ కలెక్టర్ అనుప్ పండా, ఎమర్జెన్సీ అధికారి జగన్నాథ పాఢి, జిల్లా ప్రకృతి వైపరీత్యాల వ్యవహారాల అధికారి ప్రదోష్ కుమార్ శతపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు 'బెస్ట్ ఆఫ్ ది వేస్ట్' పోటీలు



పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

రాయగడ: స్థానిక తేజస్వీ హోటల్ మైదానంలో నిర్వహిస్తున్న ఉగాది ఉత్సవాల్లో భాగంగా జిల్లా ఉగాది ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బెస్ట్ ఆఫ్ ది వేస్ట్ పోటీలు శనివారం నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన 35 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఎందుకూ పనికిరాని నిరుపయోగమైన వస్తువులను వినియోగించి సృజనాత్మకంగా రూపొందించడమే పోటీల ముఖ్యోద్దేశం. పోటీలను ఎల్ఐసీ డీవో గోవింద రథో ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు ఇటువంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విజేతలకు ఉగాది రోజున బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలియజేశారు.

గంజాయి స్వాధీనం



అరెస్టైన నిందితులతో పోలీసుల బృందం

బరంపురం: నగరానికి అక్రమంగా రవాణా చేస్తున్న 40 కిలోల గంజాయిని పెద్ద బజార్ పోలీసులు స్వాధీనం చేసుకొని, ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. ఐఐసీ అధికారి భూపతి మహంతి తెలిపిన వివరాల మేరకు.. కొందమాల్ జిల్లా సురడా మీదుగా బరంపురం నగరానికి రెండు ద్విచక్ర వాహనాలపై గంజాయి తరలిస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులకు ముందస్తు సమాచారం వచ్చింది. దీంతో బరంపురం ఎస్పీ సార్వణ్ వివేక్ ఆదేశాలతో బజార్ పోలీసుల బృందం ఫస్ట్ గేట్ జంక్షన్ మార్గంలో వాహన తనిఖీలు నిర్వహించారు. దీనిలో భాగంగా అనుమానంతో రెండు ద్విచక్ర వాహనాలపై బస్తాలను తనిఖీ చేయగా 40 కిలోల గంజాయి బయటపడింది. దీంతో గంజాయి, బైక్‌లను సీజ్‌చేసి, ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. స్వాధీనం చేసుకున్న గంజాం సుమారు రూ.6 లక్షలు ఖరీదు చేస్తుందని పోలీసులు తెలియజేస్తున్నారు.

క్లుప్తంగా

ఎన్నికల చట్టాలను గౌరవించే పార్టీ వైఎస్సార్ సీపీ



కృష్ణదాస్‌కు ఎన్నికల చట్టాలు, నియమావళి పుస్తకాన్ని అందిస్తున్న గణేష్‌నాయుడు

పోలాకి: ఎన్నికల చట్టాలను గౌరవించి, నియమావళిని శతశాతం పాటించే క్రమశిక్షణ కలిగిన పార్టీ వైఎస్సార్ సీపీ మాత్రమేనని ఆ పార్టీ లీగల్‌సెల్ జిల్లా చైర్మన్ జి.వి.వి.గణేష్ నాయుడు అన్నారు. శనివారం పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్‌ను కలిసి ఎన్నికల చట్టాలు, నియమావళికి సంబంధించిన పుస్తకాన్ని అందజేశారు. రాజకీయాల్లో సీఎం జగన్ క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా గుర్తింపుపొందారని, చట్టాలను గౌరవించి రాజ్యాంగబద్ధంగా పరిపాలన నిర్వహించిన పార్టీకి ప్రతినిధులుగా బాధ్యతగా మెలగాలని పార్టీశ్రేణులకు సూచించారు. విపక్షాల ఎత్తుగడలు, కుట్రలకు ఆవేశపడకుండా న్యాయబద్ధంగా పోరాటం చేయాలని, అంతిమ విజయం న్యాయానిదేనని చెప్పారు.

24 గంటల్లోపు బోర్లు బాగుచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

శ్రీకాకుళం పాతబస్టాండ్: గ్రామాల్లో పాడైన చేతిపంపు(బోర్లు)లను గుర్తించి 24 గంటల్లోగా మరమ్మతులు పూర్తి చేయాలని కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. కలెక్టర్ సమావేశ మందిరంలో అన్ని మండలాల ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఇంజినీరింగ్ అధికారులతో తాగునీటి ఎద్దడి, ఉపాధి హామీ పనులు, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి కొరత ఉన్న చోట్ల ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని ఆదేశించారు. ఉపాధి వేతనదారుల రోజుకూలి రూ.300కు పెరిగిందని చెప్పారు. సోమవారం నుంచి జిల్లాలో 1.82 లక్షల మంది ఉపాధి పనులకు హాజరవుతారని తెలిపారు. ఉపాధి పనులు జరిగే ప్రదేశాల వద్ద టెంట్లు, తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, జెడ్పీ సీఈవో వెంకటేశ్వరరావు, ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ఈ నాగిరెడ్డి కృష్ణమూర్తి, డీపీఓ వెంకటేశ్వర్లు, డ్వామా పీడీ ఎస్.వి.చిట్టి రాజు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇన్‌చార్జి ఎస్ఈ జి.జె.బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బుడ్డుయాత్ర



భక్తులకు అన్నప్రసాద వితరణ

ఇచ్ఛాపురం: పట్టణ పరిధిలోని బాహుదా నదిలో బుడ్డు యాత్ర శనివారం ఘనంగా నిర్వహించారు. బాహుదానది పరివాహక ప్రాంతంలో వెలసిన పాతాళ సిద్ధేశ్వరాలయం వద్ద పరమశివుడికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేశారు. 12 ఏళ్లకు ఓసారి నిర్వహించే ఈ యాత్రలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం వేలాది మందికి అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

లజపతిరాయ్ కుటుంబానికి పరామర్శ



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ధర్మాన కృష్ణదాస్

టెక్కలి: అంబేడ్కర్ యూనివర్సిటీ మాజీ వీసీ హనుమంతు లజపతిరాయ్ కుటుంబాన్ని నరసన్నపేట ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ తదితరులు శనివారం పరామర్శించారు. లజపతిరాయ్ తల్లి సుశీలమ్మ ఇటీవల మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా టెక్కలి మండలం తలగాం గ్రామంలో నిర్వహించిన సంస్మరణ కార్యక్రమానికి నాయకులు హాజరై సంతాపాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పి.రమేష్, నాయకులు హెచ్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



లజపతిరాయ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

బీజేడీ ప్రచారం ప్రారంభం



ప్రచారంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి ప్రదీప్ మాఝి తదితరులు

మల్కన్‌గిరి: జిల్లాలోని గోవిందపల్లి నుంచి మోటు వరకు బీజేడీ ఎంపీ అభ్యర్థి ప్రదీప్ మాఝి ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రతి పంచాయతీలో పర్యటించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలియజేస్తామన్నారు. సీఎం నవీన్ పట్నాయక్ అత్యధిక పథకాలను ఇదే జిల్లా నుంచి ప్రారంభించారని తెలియజేశారు. ఆదివాసీల అభివృద్ధి బీజేడీతోనే సాధ్యమన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించేందుకు బీజేడీ మరోసారి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.

'ఒడిశాకి పూర్వ వైభవం తీసుకొస్తాం'



పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

భువనేశ్వర్: రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఒడిశాకి పూర్వ వైభవం తీసుకొస్తామని బీజేపీ నాయకులు అన్నారు. స్థానిక బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో పార్టీ వ్యవస్థాపన దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మన్మోహన్ మాట్లాడుతూ.. ఒడియా భాష, సంస్కృతి, సంప్రదాయాలు, కళల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సమాజంలోని పేదవర్గాల ఆర్థికాభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. మహిళలు, యువకులు, విద్యార్థులు, రైతులకు ఉజ్వల భవిష్యత్తును కల్పించడంపై పార్టీ దృష్టి సారించిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి విజయ్‌పాల్ సింగ్ తోమర్, ఆయన సహాయకురాలు లతా ఉసేండి, రాష్ట్ర కార్యదర్శి మానస్ మహంతి తదితరులు పాల్గొన్నారు.

'ఐఐటీకి వెళ్లే విద్యార్థుల సంఖ్య పెరగాలి'



ఉత్తమ విద్యార్థులను సత్కరిస్తున్న దృశ్యం

పర్లాకిమిడి: సెంచూరియన్ పబ్లిక్ స్కూల్ నుంచి ఐఐటీకి సెలక్టయ్యే విద్యార్థుల సంఖ్య మరింత పెరగాలని సీఈవో ఎ.బలరామన్ అన్నారు. స్థానిక సెంచూరియన్ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవాన్ని శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా సెంచూరియన్ వర్సిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య డి.ఎన్.రావు మాట్లాడుతూ సెంచూరియన్ పబ్లిక్ స్కూల్ నుంచి ఈ ఏడాది ఆరుగురు విద్యార్థులు జేఈఈ, ఐఐటీకి ఎంపికయ్యారన్నారు. సెంచూరియన్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సునీతా పాణిగ్రాహి తొలుత వార్షిక పట్టికను చదవగా, వర్సిటీ రిజిస్ట్రార్ డా.అనితా పాత్రో ముఖ్య అతిథి ఎ.బలరామన్‌ను సత్కరించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఉత్సాహంగా సాంప్రదాయ దుస్తుల పోటీలు



సాంప్రదాయ వస్త్రధారణలో మహిళలు

రాయగడ: స్థానిక తేజస్వీ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న ఉగాది ఉత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన సాంప్రదాయ దుస్తుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అచ్చమైన తెలుగు మహిళగా వస్త్రాలను ధరించి ఈ పోటీల్లో పాల్గొని అందరినీ ఉత్సాహపరిచారు. అనంతరం న్యాయనిర్ణేతలు ఉగాది గురించి అడిగిన ప్రశ్నలకు వారంతా జవాబులు చెప్పి అబ్బురపరిచారు. కార్యక్రమం వీక్షించేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

బీఎస్పీ ఎంపీ అభ్యర్థిగా రాజశేఖర్



శ్రీకాకుళం న్యూకాలనీ: బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ)శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థిగా నాయుడిగారి రాజశేఖర్‌కు సీటు కేటాయిస్తూ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి ఆదేశాల మేరకు ఏపీ రాష్ట్ర అధ్యక్షులు బి.పరంజ్యోతి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజశేఖర్ యునైటెడ్ నేషన్స్ ఎగైనెస్ట్ కరప్షన్ నేషనల్ అంబాసిడర్‌గా వ్యవహరించారు.

ఆటో-ట్రాక్టర్ ఢీ



సాగునీటి కాలువలో పడిన ఆటో



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ, ఎస్‌ఐలు



ఘటనా స్థలంలో మృతి చెందిన వృద్ధురాలు గౌరమ్మ



గాయపడిన రత్నం

- వృద్ధురాలు మృతి.. మరో ఇద్దరికి గాయాలు

నరసన్నపేట: మండలంలోని లింగాలపాడు సమీపంలో ఆర్‌అండ్‌బీ రహదారిపై శనివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో సుందరాపురం గ్రామానికి చెందిన మురపాక గౌరమ్మ(80) మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళం సమీపంలోని తోటపాలెంలో కుమార్తె ఇంటి వద్ద ఉంటున్న గౌరమ్మకు స్వగ్రామం సుందరాపురంలో వితంతు పింఛన్ ఇస్తున్నారు. దీనిని తీసుకొని రెండు రోజులు అక్కడ ఉండేందుకు కుమార్తె బి.రత్నంతో కలసి సుందరాపురానికి ఆటోలో బయల్దేరింది. మార్గమధ్యలో ఎదురెదురుగా వస్తున్న ట్రాక్టర్, ఆటో ఒక దానికొకటి ఢీకొన్నాయి. ఆటో పల్టీలు కొట్టి పక్కనే ఉన్న కాలువలోకి దూసుకుపోయింది. ఆటో నుజ్జుకాగా ప్రమాద స్థలంలోనే వృద్ధురాలు మృతి చెందింది. డ్రైవర్‌తో పాటు రత్నంకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. ఘటనా స్థలాన్ని సీఐ ప్రసాదరావు, ఎస్‌ఐ అశోక్‌బాబులు పరిశీలించారు. నరసన్నపేట ఎస్‌ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, పింఛన్ కోసం వెళ్తూ వృద్ధురాలు విగతజీవిగా మారడంతో కుమారుడు తాతయ్య, కుమార్తె రత్నం, కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు.

బీజేపీ కార్యాలయం ప్రారంభం



పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

బరంపురం: స్థానిక గాంధీ నగర్ మెయిన్ రోడ్డులో బీజేపీ ప్రతిష్ఠ దివాస్ ఉత్సవాలు శనివారం నిర్వహించారు. దీనిలో భాగంగా బరంపురం లోక్‌సభ బీజేపీ అభ్యర్థి డా.ప్రదీప్ పాణిగ్రాహి పార్టీ కార్యాలయం ప్రారంభించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు సుభాష్ సాహు, కన్నుచరణ్ పతి, మహిళా మోర్చా అధ్యక్షురాలు సుభాషిణి పట్నాయక్, సునీల్ సాహు, కె.అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దొండనచో పూజలు



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

రాయగడ: స్థానిక అశోక్ నగర్ కూడలిలో శనివారం మండుటెండలో భక్తిశ్రద్ధలతో దొండనచో పూజలు నిర్వహించారు. దీంతో పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. దీక్షాధారులు రహదారిపై విన్యాసాలు ప్రదర్శించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమాన్ని తిలకించారు.

యువతకు ఉపాధి శిక్షణ

ఎచ్చెర్ల/ఎచ్చెర్ల క్యాంపస్: యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఎచ్చెర్లలో ఈ నెల 11 నుంచి ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా గ్రామీణ ప్రాంత మహిళలకు కంప్యూటర్ అకౌంటెన్సీ టాలీ, మగ్గం వర్క్‌లో 30 రోజుల ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నామని సంస్థ డైరెక్టర్ కల్లూరి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణా కాలంలో ఉచిత వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తామని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9553410809, 7993340407 నంబర్లను సంప్రదించాలన్నారు.

ఎంపీకి టికెట్ తలనొప్పి

శ్రీకాకుళం: శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు పరిస్థితి ముందుకు వెళితే నుయ్యి... వెనక్కి వెళితే గొయ్యిలా తయారైంది. ఇంతవరకు ఎంపీ ఇక్కడ ఎన్నికల ప్రచారంలో పాల్గొనలేదు. గుండ, గొండు వర్గాల మధ్య అభ్యర్థిత్వం విషయంలో జరుగుతున్న పోరే దీనికి కారణమని అంతా అంటున్నారు. టీడీపీ అభ్యర్థి గొండు శంకర్ శనివారం పట్టణంలో నిర్వహించిన సైకిల్ ర్యాలీకి రావాలని ఎంపీని కోరగా తాను తప్పకుండా పాల్గొంటానని హామీ ఇచ్చారు. తీరా సమయం వచ్చేసరికి తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు మెండ దాసునాయుడును పంపించి ఇటీవలి తన నానమ్మ చనిపోవటం వల్ల కార్యక్రమానికి రాలేకపోతున్నామని జాబు పంపించారు. కానీ ఆమదాలవలస, టెక్కలి, పలాస నియోజకవర్గాల్లో జరిగిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొనడం గమనార్హం. శ్రీకాకుళం నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల్లో గందరగోళ పరిస్థితి నెలకొంది. గుండ అప్పల సూర్యనారాయణ వర్గం రోజుకో సమావేశం నిర్వహిస్తూ ఒకటి రెండు రోజుల్లో తమకు టికెట్ లభిస్తుందని చెబుతుండగా, గొండు శంకర్ వర్గం రెండు రోజుల్లో బీ ఫారం వస్తుందని ప్రచారం చేసుకుంటున్నారు.

తుది దశకు టెన్త్ మూల్యాంకనం



స్పాట్ కేంద్రంలో ఎగ్జామినర్లకు సూచనలు చేస్తున్న ఆర్జేడీ విజయభాస్కర్

శ్రీకాకుళం న్యూకాలనీ: పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ తుది దశకు చేరుకుంది. శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, మహాలక్ష్మినగర్ కాలనీలో ఉన్న శ్రీచైతన్య పాఠశాల రెండు కేంద్రాలుగా జిల్లాలో ఏప్రిల్ ఒకటో తేదీన టెన్త్ మూల్యాంకనం మొదలైంది. మొత్తం 8 రోజుల పాటు జరగనున్న ఈ మూల్యాంకన ప్రక్రియ సోమవారంతో పూర్తికానుంది. జిల్లాకు 1.85 లక్షల జవాబు పత్రాలు వచ్చాయి. వీటిలో బాలికోన్నత పాఠశాల కేంద్రంగా తెలుగు, బయలాజికల్ సైన్స్, సోషల్ స్టడీస్ పేపర్లకు దిద్దుబాటు చేస్తున్నారు. శ్రీచైతన్య పాఠశాలలో ఇంగ్లిష్, హిందీ, మ్యాథ్స్, ఫిజికల్ సైన్స్ పేపర్లకు దిద్దుబాటు ప్రక్రియ శరవేగంగా సాగుతోంది.

స్పాట్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్జేడీ..

పదో తరగతి మూల్యాంకన కేంద్రాలను పాఠశాల విద్య ఆర్జేడీ(విశాఖపట్నం) బి.విజయభాస్కర్ శని వారం పరిశీలించారు. ఉత్తరాంధ్ర జిల్లాల టెన్త్ మూల్యాంకన కేంద్రాల పరిశీలనలో భాగంగా జిల్లాకు వచ్చిన ఆయన స్పాట్ కేంద్రంలో ఏర్పాట్లను ముఖ్యంగా వసతులను, సౌకర్యాలను పరిశీలించారు. ఫర్నీచర్, లైట్లు, ఫ్యాన్లు, తాగునీరు, మరుగు దొడ్లు పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. వసతుల కల్పనపై ఆర్జేడీ సంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్జేడీ వెంట డీఈవో/క్యాంప్ ఆఫీసర్ కె.విజయభాస్కర్, అసిస్టెంట్ కమిషనర్ లియాకత్ ఆలీ ఖాన్, డిప్యూటీ క్యాంప్ ఆఫీసర్లు ఆర్.విజయకుమారి, ఎన్.రామకృష్ణ, హెచ్‌ఎం ఎం.వాగ్దేవి, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్లు, సీఈలు,హెచ్‌ఎంలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్టీపీసీ కర్మాగారంలో అగ్ని ప్రమాదం



కర్మాగారం వద్ద అలముకున్న పొగ

భువనేశ్వర్: అంగుల్ జిల్లా తాల్చేర్ కనిహా వద్ద నున్న నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) కర్మాగారంలో శనివారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ప్రాథమిక సమాచారం ప్రకారం కర్మాగారం కన్వేయర్ బెల్ట్‌లో మంటలు చెలరేగి ప్రమాదం సంభవించింది. దీంతో ఆ ప్రాంతమంతా పొగతో నిండిపోవడంతో సిబ్బంది, స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అగ్నిమాపక శాఖ నుంచి రెండు బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. కార్ఖానాలోని అగ్నిమాపక యూనిట్ కూడా మంటలను ఆర్పేందుకు రంగంలోకి దిగింది. అగ్ని ప్రమాదానికి ఖచ్చితమైన కారణం ఇంకా తెలియనప్పటికీ, కన్వేయర్ బెల్ట్ ద్వారా రవాణా చేయబడిన బొగ్గు కారణంగా ఇది జరిగి ఉంటుందని భావిస్తున్నారు. యూనిట్ 2, 3 మధ్య ఉన్న బొగ్గు బదిలీ పాయింట్ 16తో పాటు కన్వేయర్ బెల్ట్ 15 ఎ మరియు బి వద్ద ఉదయం 8.10 గంటలకు మంటలు చెలరేగినట్లు సీఐఎస్ఎఫ్ వర్గాలు తెలిపాయి. తక్షణమే కార్ఖానా విపత్తు నిర్వహణ వర్గం రంగంలోకి దిగింది. ప్రమాదంలో అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోలేదు. విధి నిర్వహణలో ఉన్న సీఐఎస్ఎఫ్ జవాను స్వల్పంగా గాయపడ్డాడు. ప్రథమ చికిత్సతో కోలుకున్నాడని మంటల నివారణ, గాలింపు చర్యల్లో పాల్గొన్న అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. ప్రమాద పరిస్థితి దృష్టికి రావడంతో మంటలను అదుపు చేసేందుకు 500 మెగావాట్ల యూనిట్ 3ని తాత్కాలికంగా మూసివేశారు. ప్రమాదానికి కారణాలను సమీక్షిస్తున్నారు. అవసరమైన మరమ్మతుల పనులు త్వరలో ప్రారంభమవుతాయని సంబంధిత అధికార వర్గాలు తెలిపాయి.

చెరువులో బస్సు బోల్తా

- 20 మందికి గాయాలు



ప్రమాదానికి గురైన బస్సు

భువనేశ్వర్: నగర శివారులోని పిత్తాపల్లి ఛక్ సమీపంలో శనివారం మో బస్సు ప్రమాదానికి గురయ్యింది. 16వ నంబర్ జాతీయ రహదారి వెంబడి వెళ్తుండగా ప్రమాదవశాత్తు రోడ్డు పక్కన ఉన్న చెరువులోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో 20 మంది ప్రయాణికులు గాయపడ్డారు. వారిలో కొందరు తీవ్రంగా గాయపడ్డారు. అయితే డ్రైవర్ పరారైనట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళ్తే.. భువనేశ్వర్ నుంచి మో బస్సు ఖుర్దా వైపు వెళ్తున్నప్పుడు అకస్మాత్తుగా చెరువులోకి దూసుకెళ్లడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. మో బస్సు డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. పోలీసులకు సమాచారం అందడంతో ఘటనా స్థలం సందర్శించారు. స్థానికులు సకాలంలో సంఘటనా స్థలానికి చేరుకుని ప్రయాణికులకు సహాయక చర్యలు అందజేసి ఆదుకున్నారు. గాయపడిన ప్రయాణికులందరినీ ఖుర్దాలోని ఆస్పత్రికి తరలించారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం భువనేశ్వర్ ఎయిమ్స్‌కి తరలించారు. 6 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. వైద్య ఖర్చులన్నీ జిల్లా యంత్రాంగం భరిస్తుందని అధికారులు ప్రకటించారు.

ఉద్దానంలో అటవీ శాఖాధికారుల అవగాహన

మందస: ఉద్దానంలో ఎలుగుబంట్లు బీభత్సం సృష్టిస్తుండడంతో అటవీ శాఖాధికారులు ప్రజలను చైతన్యపరుస్తున్నారు. డిప్యూటీ రేంజ్ అధికారి ఐ.రాము ఆధ్వర్యంలో శనివారం మందస మండలంలోని బహడపల్లి, నారాయణపురం, నల్లబొడ్లూరు, బిడిమి, అనకాపల్లి, సంతోష్‌నగర్ తదితర గ్రామాల్లో పర్యటించి, ఎలుగుబంట్లపై అవగాహన కల్పిస్తున్నారు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో.. మైక్ ద్వారా వివరి స్తున్నారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, జీడి, మామిడితోటలకు వెళ్లేటప్పుడు శబ్దం చేయాలని, చేతికర్రలను పట్టుకోవాలన్నారు. సూర్యోదయానికి ముందు, సూర్యాస్తమయం తర్వాత తోటల్లో ఉండరాదన్నారు. గ్రామాల్లోకి ఎలుగుబంట్లు వచ్చేటప్పుడు తప్పక అటవీ శాఖాధికారులు, సిబ్బందికి సమాచారం ఇవ్వాలని, ఎలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడవద్దన్నారు. కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ అధికారు లు ఎం.పోలయ్య, దుర్గాదేవి, వెన్నెల, ఏబీఓ లు ఎ.బాబురావు, సురేష్ పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య



సంగీత మృతదేహం

మందస: మండలంలోని హంసరాళి పంచాయతీ చికిడిగాం గ్రామానికి బలియాసెట్టి సంగీత(27) అనే వివాహిత శనివారం ఆత్మహత్యకు పాల్పడింది. ఈమె అనారోగ్య కారణాలతో గన్నేరుపప్పు మింగింది. పొలం పనులకు వెళ్లి ఇంటికి తిరిగి వచ్చిన భర్త కృష్ణ తీవ్ర అస్వస్థతకు గురైన భార్యను చూసి.. ఏమైందని అడుగగా పరిస్థితిని ఆమె చెప్పడంతో హరిపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో టెక్కలి ప్రభుత్వాసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ఆమె మరణించింది. భర్త కృష్ణ ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ బి.అనిల్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పారిశ్రామిక అవసరాలపై అవగాహన

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రస్తుత పారిశ్రామిక అవసరాలపై ఇంజినీరింగ్ విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని విశాఖపట్నానికి చెందిన క్యూస్ట్ గ్లోబల్ సంస్థ టెక్నికల్ మేనేజర్ వై.దిలీప్ అన్నారు. ఎచ్చెర్లలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలోని ఏపీజే అబ్దుల్ కలాం ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో శనివారం 'సెమీ కండక్టర్ పరిశ్రమ విస్తరణ, ప్రస్తుత పరిణామాలు' అనే అంశంపై ఒక్కరోజు వర్కుషాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నూతన సాంకేతిక పరిజ్ఞానం అత్యంత వేగంగా విస్తరిస్తోందని చెప్పారు. పారిశ్రామిక రంగంలో అనేక మార్పులు వస్తున్నాయని తెలిపారు. సాంకేతిక అంశాలపై పట్టు సాధించడంతో పాటు పారిశ్రామిక అవసరాలు తెలుసుకునేందుకు ఇంటర్న్‌షిప్ చేపట్టాలన్నారు. సెమీ కండక్టర్ రంగంలో మెమొరీ చిప్‌లు, మైక్రో ప్రాసెసర్, ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ తయారీ ఎంతో కీలకమని చెప్పారు. కంప్యూటర్, మొబైల్, హార్డ్‌వేర్, మెడికల్ వంటి అంశాల్లో భవిష్యత్తులో ఇంకా మార్పులు వస్తాయన్నారు. అమెరికా, థాయిలాండ్, చైనా వంటి దేశాల్లో సాంకేతిక ప్రగతి శరవేగంగా ముందుకు సాగుతోందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ పి.సుజాత, ప్రిన్సిపాళ్లు చింతాడ రాజశేఖర్‌రావు, ఎస్.ఉదయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటే కీలకం



ఎచ్చెర్ల క్యాంపస్: విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా అధికారుల బృందం

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రజాస్వామ్యం బలోపేతం కావాలంటే ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని అంబేడ్కర్ వర్సిటీ రిజిస్ట్రార్ పి.సుజాత అన్నారు. ఎచ్చెర్లలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయాన్ని జిల్లా అధికారుల బృందం శనివారం సందర్శించి ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎన్నికల నోటిఫికేషన్ ముందువరకు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. శతశాతం ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. విద్యావంతులు, మేధావులు, విద్యార్థులు నిర్లక్ష్యం వహించకుండా పోలింగ్ బూత్‌కు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖాధికారి ఎన్.నారాయణరావు, డీఎస్‌డీవో కె.శ్రీధర్, సెట్‌శ్రీ మేనేజర్ వి.వి.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వీప్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు సైతం ఓటు హక్కు, వేసవి తీవ్రత జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



ఎచ్చెర్ల: మానవహారంగా ఏర్పడిన మహిళలు

ఓటు హక్కుపై అవగాహన..

ఎచ్చెర్ల: మండల కేంద్రం ఎచ్చెర్లలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అన్ని ఎస్‌హెచ్‌జీ సంఘాల అధ్యక్షులతో స్వీప్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు ఏపీఎం రామ్మూర్తి మాట్లాడుతూ ఓటు హక్కును ప్రతిఒక్కరూ బాధ్యతగా భావించాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమని, నీ ఓటు-నీ భవిష్యత్తు అని నినాదాలు చేశారు.

క్లుప్తంగా

గుచ్చిమిలో మామిడి, టేకు తోటలు దగ్ధం



కాలిపోయిన టేకు మొక్కలు, మామిడి తోటలు

సీతానగరం: మండలంలోని గుచ్చిమి సమీపం లో జీడి, మామిడి, టేకు తోటల్లో శనివారం వేకువజామున సంభవించిన అగ్ని ప్రమాదం లో 15 ఎకరాల్లో తోటలు కాలిపోయినట్టు రైతులు తెలిపారు. సీహెచ్ అప్పలనాయుడు, బి.శంకరరావులతో పాటు పలువురు రైతులకు చెందిన తోటలు కాలిపోయినట్టు తెలిపారు. గుచ్చిమి రెవెన్యూ పరిధిలో తాన్న సీతారాం పురం - గుచ్చిమి గ్రామాల మధ్య బీటీ రోడ్డుకు ఆనుకుని ఉన్న 25 మంది రైతుల తోటలు కాలిపోయినట్టు గుర్తించారు. వ్యవసా యాధికారులు స్పందించి తోటల్లో జరిగిన నష్టాన్ని జిల్లా స్థాయి ఉన్నతాధికారులకు నివేదిక అందించారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు

పార్వతీపురం టౌన్: ఒడిశా రాష్ట్ర బందుగామ్ గ్రామానికి చెందిన బిక్రమాదిత్య అలియాస్ గొల్లబాబు అదృశ్యమైనట్టు కేసు నమోదు చేసి నట్టు సీఐ కృష్ణారావు శనివారం తెలిపారు. గొల్లబాబు ఆరోగ్యం బాగా లేకపోవడంతో పార్వతీపురం పట్టణంలోని కర్షక మహర్షి ఆస్పత్రిలో కుటుంబ సభ్యులు చికిత్స కోసం చేర్చారు. ఈ నెల 3న రాత్రి 8 గంటల సమ యంలో ఎవరికీ చెప్పకుండా ఆస్పత్రి నుంచి వెళ్లిపోయినట్టు అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. బిక్రమాదిత్య ఆచూకీ తెలిస్తే పార్వతీపురం పట్టణ పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సీఐ కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు



క్షతగాత్రులను 108 వాహనంలో ఆస్పత్రికి తరలిస్తున్న సిబ్బంది

బొండపల్లి: స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమీపంలో జాతీయ రహదారి 26పై శనివారం మధ్యాహ్నం కారును వెనుక నుంచి వచ్చిన బైక్ ఢీకొనడంతో ఇద్దరు తీవ్రంగా గాయప డ్డారు. వేగంగా వస్తున్న బైక్ అదుపు తప్పి కారును ఢీకొంది. దీంతో బైక్‌పై ప్రయాణం చేస్తున్న ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగా త్రులను 108 వాహనంలో విజయనగరంలోని కేంద్ర సర్వజన ఆస్పత్రికి తరలించారు. గాయ పడిన వారు గజపతినగరం మండలం లింగా లవలస గ్రామానికి చెందిన వారుగా గుర్తిం చారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

104 మద్యం సీసాలతో ఒకరి అరెస్టు



స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లతో సీఐ, తదితరులు

బొబ్బిలి: సర్కిల్ పరిధిలోని బాడంగి మం డలం గొల్లాదికి చెందిన మోర్చ ఆనందరావు మోటారు సైకిల్‌పై 104 మద్యం సీసాలను తరలిస్తుండగా కాపు కాచి అరెస్టు చేసినట్టు ఎస్‌ఈబీ సీఐ బీవీ మురళీధర్ తెలిపారు. అతని నుంచి మద్యం సీసాలను, మోటారు బైక్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి నట్టు చెప్పారు. ఆనందరావును రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్టు సీఐ తెలి పారు. దాడుల్లో ఎస్ఐలు ఎస్వీ రామారావు, ఎల్.తిరుపతిరావు, హెచ్‌సీ బి.మాధవీ దేవి పాల్గొన్నట్టు చెప్పారు.

యువతి ఆత్మహత్య

సాలూరు రూరల్: మండలంలోని దండిగా గ్రామానికి చెందిన చెడ్డ పోలమ్మ (19) ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ బాలకృష్ణ శని వారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకా రం... దండిగాం గ్రామానికి చెందిన చెడ్డ పోలమ్మ ఏ పనీ లేకుండా ఇంటి దగ్గర ఉం టుందని తల్లిదండ్రులు మందలించడంతో సుమారు 25 రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లి పోయింది. బంధువుల ఇంటికి వెళ్లి ఉంటుం దని పెద్దగా పట్టించుకోలేదు. శనివారం గ్రామానికి చెందిన వ్యక్తి గ్రామ సమీపంలో ఉన్న కొండపైకి వెళ్లి చూడగా పోలమ్మ మృత దేహం కనిపించడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెళ్లి చూడగా సుమారు మూడు వారాల కిందట చనిపోయి ఉంటుందని భావిస్తున్నామని సీఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

ఆకతాయిలపై చర్యలు తీసుకోవాలి

పూసపాటిరేగ: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముఖద్వారం వద్ద ఆకతాయిల ఆగ డాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, వాటికి అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతు న్నారు. గత కొంత కాలంగా పాఠశాల వద్ద విద్యార్థులపై ర్యాగింగ్‌కు పాల్పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. నిత్యం అదేపనిగా ఆకతాయిలు వేధింపులకు పాల్పడుతున్నారు.

ప్రసవాలకు.. కేరాఫ్ ప్రభుత్వ ఆస్పత్రులు

- శతశాతం ప్రసవాలు ఆస్పత్రుల్లోనే..
- లక్ష్యానికి మించి ముందుకు...



ఘోషాస్పత్రిలో వైద్య సేవలు పొందుతున్న మహిళలు

విజయనగరం ఫోర్ట్: ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే గర్భి ణులు ప్రసవానికి ఆసక్తి చూపుతున్నారు. గతానికి భిన్నంగా ప్రభుత్వ ఆస్పత్రులంటే సుఖ ప్రసవానికి కేరాఫ్ చిరునామాగా నిలుస్తున్నాయని పేర్కొం టున్నారు. 2019కు ముందు జిల్లాలో చాలా వరకు ఇంటి వద్ద ప్రసవాలు (హోం డెలవరీ) జరిగేవి. ఇం టి ప్రసవాలు వల్ల మాత, శిశు మరణాలు సంభవిం చేవి. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంటి ప్రసవాలకు పూర్తిగా చెక్ పెట్టింది. మాత, శిశు మరణాలు తగ్గించడమే లక్ష్యంగా ఆస్ప త్రుల్లో ప్రతి గర్భిణి ప్రసవం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

ఆస్పత్రుల్లో సకల సౌకర్యాలు..

జిల్లాలో ఉన్న అన్ని ఆస్పత్రుల్లోను ప్రసవాలు జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ మేరకు ప్రసవాలు నిర్వాహణకు అవసరమైన వసతులను కల్పించింది. పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఏరియా ఆస్పత్రులు, జిల్లా ఆస్పత్రుల్లో కాన్పు గదులను, ఆపరేషన్ థియేటర్స్‌ను ఆధునీకరించి, అవసర మైన పరికరాలను ఏర్పాటు చేసింది. దీని వల్ల పీహెచ్‌సీ, సీహెచ్‌సీ, ఏరియా ఆస్పత్రి, జిల్లా ఆస్పత్రుల్లోను ప్రసవాలు జరుగుతున్నాయి. ఆస్ప త్రుల్లో సౌకర్యాలు ఉండడం వల్ల గర్భిణులు ఆస్ప త్రుల్లో ప్రసవాలు జరిపించుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. దీనికి తోడు డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా ప్రసవం జరిపిస్తున్నారు. ఆరోగ్య ఆసరా క్రింద వీరికి రూ.5 వేలు ప్రోత్సాహకంగా అంద జేస్తున్నారు. దీని వల్ల ఆస్పత్రుల్లో ప్రసవాలు జరు గుతున్నాయి.

జిల్లాలో ఇలా..

ప్రసవాలు నిర్వహించే ప్రభుత్వ ఆస్పత్రులు జిల్లాలో 57 ఉన్నాయి. వాటిలో 48 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీ), 5సామాజిక ఆరోగ్య కేంద్రాలు(సీహెచ్‌సీ), మూడు ప్రాంతీయ ఆస్ప త్రులు (ఏరియా ఆస్పత్రులు)తో పాటు ఘోషా స్పత్రి ఒకటి ఉంది. ప్రైవేటు ఆస్పత్రులు 70 వరకు ఉన్నాయి.



ఈ ఫొటోలో కనిపి స్తున్న బాలింత పేరు కె.కామయ్యమ్మ. ఈమెది మెంటాడ మం డలం జక్కువ గ్రామం. పురిటి నొప్పులు రావ డంతో కుటుంబ సభ్యులు విజయనగరంలోని ఘోషాస్పత్రిలో చేర్పించారు. ఆమెకు ఘోషాస్పత్రి వైద్యులు సుఖ ప్రసవం జరిపించారు. డిశ్చార్జ్ అనం తరం తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనం ద్వారా ఇం టికి పంపించారు.



ఈ ఫొటోలో కనిపి స్తున్న మహిళ పేరు జె.రమణి. ఈమెది బొండపల్లి మండలం గిట్టుబిల్లి గ్రామం. పురిటి నొప్పులు రావడంతో కొద్ది రోజుల క్రితం కుటుంబ సభ్యులు ఘోషాస్ప త్రిలో చేర్పించారు. వైద్యులు సాధారణ ప్రసవం కోసం ప్రయత్నించారు. సాధ్యం కాక పోవడంతో సిజేరియన్ చేశారు. ఆమె పండం టి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఎంతో ప్రేమగా వైద్యులు తనకు ప్రసవం జరిపించారని ఆమె సంతోషం వ్యక్తం చేస్తోంది.

శతశాతం ప్రసవాలు ఆస్పత్రుల్లోనే..

ప్రసవాలు శతశాతం ఆస్పత్రుల్లోనే జరుగుతు న్నాయి. గర్భిణులు అందరూ ఆస్పత్రుల్లో ప్రస వాలు జరిపించుకునే విధంగా వైద్యాధికారులు చర్యలు తీసుకుంటున్నారు. 2022 - 23 సంవ త్సరంలో 22,201 ప్రసవాలు లక్ష్యం కాగా 22,200 ప్రసవాలు ఆస్పత్రుల్లోనే జరిగాయి. అదేవిధంగా 2023 - 24లో ప్రసవాల లక్ష్యం 19,402 కిగాను, 19,400 ప్రసవాలు ఆస్పత్రుల్లోనే జరిగాయి. గర్భం దాల్చిన నాటి నుంచి ప్రసవం అయ్యే వరకు వైద్య సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. గర్భి ణులకు అవసరమైన వైద్య తనిఖీలు సకాలంలో చేయిస్తున్నారు. గర్భిణులను ప్రసవ తేదీకి రెండు, మూడు రోజులు ముందు ఆస్పత్రుల్లో చేర్పించి ప్రసవం జరిపిస్తున్నారు. హైరిస్క్ గర్భిణులను వారం రోజులు ముందు చేర్పిస్తున్నారు.

15 నుంచి సముద్రంలో చేపల వేట నిషేధం



నిర్మలాకుమారి

పూసపాటిరేగ: సముద్రం లో ఈ నెల 15 నుంచి జూన్ నెల 14 వరకు 61 రోజుల పాటు చేపల వేట నిషేధిస్తూ ఉత్తర్వులు వెలువడినట్లు మత్స్య శాఖ డీడీఎస్. నిర్మలా కుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాదేశిక సముద్ర జలాలలో చేపల వేట చేసే యాంత్రిక పడవల (మెకనైజ్‌డు మరియు మోటారుబోటులు)లో అన్ని రకాలు చేపలు వేటను నిషేధించినట్లు తెలిపారు. సముద్ర జలాలలో వివిధ చేప, రొయ్యల జాతులు సంతానోత్పత్తి కాలంలో తల్లి చేపలు మరియు రొయ్యలను సంర క్షించడం, వాటి సంతతిని ప్రోత్సహించడం ద్వారా సుస్థిరతను సాధించవచ్చునని పేర్కొన్నారు. నిషేధ ఉత్తర్వులు అనుసరించి సముద్ర జలాలలో యాం త్రిక పడవలపై మత్స్యకారులు ఎటువంటి వేట చేయకుండా మత్స్యశాఖ అధికారులకు సహకరిం చాలని కోరారు. నిషేధ ఉత్తర్వులు ఉల్లంఘించి వేట చేసిన బోట్లు రిజిస్ట్రేషన్లు రద్దు చేయడంతో పాటు బోటు యజమానులపై ఆంధ్రప్రదేశ్ మత్స్య క్రమబద్ధీకరణ చట్టాన్ని అనుసరించి చర్యలు ఉం టాయని తెలిపారు. అట్టి బోట్లును మత్స్య సంప దతో పాటు బోట్లు స్వాధీనం చేసుకోవడంతో పాటు ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు రద్దు చేస్తామని పేర్కొన్నారు.

ఆర్యవైశ్యలను కించపరచడం చంద్రబాబుకు తగదు



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు

విజయనగరం: కిరాణా వ్యాపారులను, ఆర్యవైశ్య లను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్ర బాబునాయుడు కించపరచడం బాధాకరమని రిటైర్డు కిరాణా మర్చంట్స్ అసోసియేషన్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బొడ్డు రమేష్, ఒబ్బిలిశెట్టి సునీల్ పేర్కొన్నారు. స్థానిక ఆర్యవైశ్య సంఘ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మూడు రోజుల క్రితం రావులపాలెం బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ కిరా ణా షాపుల్లో గంజాయి అమ్ముతున్నారని అనడం తీవ్రంగా తమను కలిచి వేసిందన్నారు. తక్షణమే తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, వైశ్య కార్పొ రేషన్ డైరెక్టర్ కుమ్మరిగుంట శ్రీనివాసరావు, పట్టణ వాణిజ్య విభాగం అధ్యక్షుడు బొడ్డు పండు, చాం బర్ ఆఫ్ కామర్స్ జాయింట్ సెక్రటరీ మలిశెట్టి మల్లికార్జునరావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్య క్షుడు ఒబ్బిలిశెట్టి వెంకటరమణమూర్తి(రాంజీ) తది తరులు పాల్గొన్నారు.

200 కిలోల గంజాయి స్వాధీనం



గంజాయి తరలిస్తూ పట్టుబడిన రాజస్తాన్ వ్యక్తులతో ఎస్.కోట పోలీసులు

శృంగవరపుకోట: అరకు - విశాఖ మార్గంలో అక్ర మంగా తరులుతున్న గంజాయిని ఎస్.కోట పోలీ సులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించి ఎస్.కోట ఎస్ఐ సీహెచ్ గం గరాజు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శనివారం ఉదయం ఎస్.కోట పట్టణ శివారులో పందిరప్పన్న జంక్షన్ వద్ద వాహన తనిఖీలు చేస్తున్న ఎస్.ఐ గం గరాజు బృందం అరకు నుంచి వస్తున్న బొలెరో వాహనాన్ని ఆపి సోదా చేశారు. సదరు వాహనంలో ముగ్గురు వ్యక్తుల వద్ద 200 కిలోల గంజాయిని గుర్తించారు. వెంటనే గంజాయిని, వాహనాన్ని స్వాధీనం చేసుకుని, ముగ్గురు వ్యక్తుల్ని అదుపులోకి తీసుకున్నారు. నిందితులు రాజస్తాన్ రాష్ట్రానికి చెం దిన కైలాస్ చంద్ బలాయ్, మహవీర్‌కుమార్ జాట్, శివలాల్ జాట్‌లుగా గుర్తించారు. వీరి ముగ్గురిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరు స్తామని ఎస్ఐ తెలిపారు.

క్వారీ తవ్వకాలను పరిశీలించిన అధికారులు

భోగాపురం: మండలంలోని రామచంద్రపేట గ్రా మ సమీపంలో ఉన్న పలు క్వారీలను జిల్లా గనులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా శనివారం పరిశీ లించారు. రామచంద్రపేట, కొండ్రాజుపాలెం గ్రామాలకు చెందిన పలువురు వ్యక్తులు కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు వచ్చి ఆయా ప్రాంతాలను పరిశీలించారు. క్వారీల నిర్వాహణ వలన తమ గృహాలు బీట్లు పడుతున్నాయని, తాగు నీరు సైతం కలుషితమై గ్రామాల్లోని ప్రజలు రోగాల బారిన పడుతున్నామంటూ గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఉన్న క్వారీలు చాలక కొత్తగా వస్తున్న క్వారీలకు అనుమతులు ఇవ్వొద్దంటూ నినాదాలు చేశారు. కొత్త క్వారీలకు అనుమతులు ఇస్తే ఉపేక్షించేది లేదంటూ గ్రామ స్తులు అధికారుల వద్ద తేల్చి చెప్పారు. తహసీల్దార్ శ్యామ్‌ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

భారీగా బెల్లం ఊట ధ్వంసం



వంగర: బెల్లం ఊటను ధ్వంసం చేస్తున్న ఎస్ఈబీ సిబ్బంది

వంగర: మండలంలోని జేకేగుమ్మడ సమీపంలో సారా తయారీకి సిద్ధం చేసిన 1400 లీటర్ల పులిసిన బెల్లం ఊటను రాజాం ఎస్‌ఈబీ సిబ్బంది ధ్వంసం చేశారు. ఎస్‌ఈబీ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీధర్ ఆధ్వర్యంలో శనివారం సారా స్థావరాలపై దాడులు చేశారు. బెల్లం ఊటను గుర్తించి ధ్వంసం చేశారు. సారా తయారీ, తరలింపుపై సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఎస్‌ఈబీ ఎస్సైలు ఎస్.చంద్రశే ఖర్, ఎం.శ్రీనివాసరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

- **రామభద్రపురం:** మండలంలోని చందాపురం శివారులో సారా బట్టీలపై ఎస్సై జ్ఞానప్రసాద్ సిబ్బందితో కలిసి శనివారం దాడి చేశారు. సారా తయారీకి సిద్ధం చేసిన 1000 లీటర్ల బెల్లం ఊట గుర్తించి ధ్వంసం చేశారు. సారా తయారీదారులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

సంతకవిటి: మండల పరిధిలోని తమరాం గ్రామం వద్ద నాగావళి నదీ తీరం నుంచి అక్రమం గా ఇసుకను తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌ను శుక్రవారం రాత్రి పట్టుకొని, కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ ఎస్.దుర్గాప్రసాద్ శనివారం తెలిపారు. తమరాం వీఆర్‌ఓ షేక్ ఖరీమ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రూ.9 లక్షల నగదు స్వాధీనం

డెంకాడ: మండలంలోని మోదవలస పోలీస్ చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక కారు నుంచి సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.9 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డెంకాడ పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం - విశాఖ జాతీయ రహదారిపై మోదవలస సమీపంలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టు వద్ద శుక్రవారం రాత్రి విశాఖ నుంచి విజయనగరం వైపు వస్తున్న కారును ఆపి ఎస్ఐ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏఎస్ఐ ఖాన్, కానిస్టే బుల్ పైడిరాజులు మధ్యవర్తులైన అధికారుల సమక్షంలో తనిఖీ చేశారు. కారులో రూ.9 లక్షలు లభ్యమయ్యాయి. వీటికి సంబంధించి సరైన పత్రాలు చూపించకపోవడంతో ఎన్నికల ప్రవ ర్తనా నియమావళిని అనురించి నగదును స్వా దీనం చేసుకున్నారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన సాయి సోమనాథ్ పాడి తదితరులు ఈ నగదును వ్యాపార అవసరాల నిమిత్తం తరలిస్తున్నట్టు చెప్పారు. సరైన పత్రాలు లేకపోవడంతో పోలీ సులు స్వాధీనం చేసుకున్నారు.

మద్యం బాటిళ్లతో ఇద్దరి అరెస్టు

డెంకాడ: మద్యం అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు శనివారం అదుపు లోకి తీసుకున్నారు. పెదతాడివాడ జంక్షన్ వద్ద మోటారు సైకిల్‌పై మద్యం తరలిస్తున్న వ్యక్తిని పట్టుకుని అతని వద్ద 52 మద్యం బాటిళ్లను స్వా దీనం చేసుకున్నట్లు ఎస్సై కృష్ణమూర్తి తెలి పారు. అలాగే కె.ముంగినాపల్లి శివారు ప్రాం తంలో మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని అదుపు లోకి తీసుకుని అతని వద్ద 44 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

17 మందిపై కేసు నమోదు

నెల్లిమర్ల రూరల్: తమ సమస్యలు పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ.. మిమ్స్ యాజమాన్యా నికి వ్యతిరేకంగా ఉద్యోగులు గత కొన్ని రోజు లుగా నిరసన తెలియజేస్తున్నారు. ఇందులో భాగంగా యాజమాన్యానికి అనుకూలంగా ఉన్న సిబ్బంది ఇళ్లను శుక్రవారం ముట్టడిం చారు. జరజాపుపేటలో హెచ్‌ఆర్ ఇంటితో పాటు మరో ఉద్యోగి ఇంటిని, అలాగే వైఎస్సార్ నగర్‌కు చెందిన ఉద్యోగిని నిర్బంధించారు. దీనిపై మిమ్స్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. విజయనగరం 2వ పట్టణ పోలీస్ స్టేష న్‌లో 12 మందిపై, నెల్లిమర్ల పోలీస్ స్టేషన్‌లో 5 గురిపై కేసు నమోదు చేసి శనివారం వారిని రిమాండ్‌కు తరలించామని ఎస్సై రామగణేష్ తెలిపారు.

ఇద్దరు బెట్టింగ్ రాయుళ్లు అరెస్టు

రాజాం సిటీ: పట్టణ పరిధి తెలగవీధి, పుచ్చలవీ ధికి చెందిన ఇద్దరు బెట్టింగ్ రాయుళ్లను శని వారం అరెస్టు చేశామని రాజాం టౌన్ సీఐ డి.మోహనరావు తెలిపారు. ఐపీఎల్ సీజన్ కావ డంతో బెట్టింగ్‌లకు పాల్పడుతున్నట్లు అందిన సమాచారం మేరకు దాడి చేసి పట్టుకున్నామని అన్నారు. వీరి నుంచి రూ.18,500లు నగదుతో పాటు ఆరు సెల్‌ఫోన్లు, బెట్టింగ్‌కు ఉపయోగించే పుస్తకాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని తెలిపారు.

మానిపుండు నివారణకు చర్యలు



బుడ్డిపేట పొలంలో మానిపుండు సోకిన వరి చేను

సీతానగరం: మండలంలో రబీ వరి సాగు చేస్తున్న పొలాల్లో మానిపుండు తెగులు సోకిందని నివార ణకు రైతులు చర్యలు చేపట్టాలని ఏఓ ఎస్.అవినాష్ సూచించారు. మండలంలోని బుడ్డిపేట, లక్ష్మీపురం , చెల్లన్నాయుడువలస గ్రామాల్లో రబీ వరి పంట పొలాలను, బూర్జలో మొక్కజొన్న పంట పనులను ఆయన శనివారం పరిశీలించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న 360 ఎకరాల్లో, వరి 210 ఎకరాల్లో ఈ పంట నమోదు చేసినట్టు తెలిపారు. మొక్కజొన్న హెక్టారుకు 60 క్వింటాళ్లు, వరికి ఒక హెక్టారుకు 60 క్వింటాళ్ల దిగుబడి రావచ్చని నిర్ధారించినట్టు పేర్కొన్నారు. వరి పం టలో మానిపండు తెగులు వల్ల దిగుబడి తగ్గే అవ కాశం ఉందని దీని నివారణకు కోసం రైతులు ముం దస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

ప్రజారోగ్యమే లక్ష్యం



నర్సిపురం గ్రామంలో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ తిరుమలప్రసాద్

పార్వతీపురం టౌన్: గ్రామస్తుల ఆరోగ్య భద్రతే ధ్యేయమని డాక్టర్ తిరుమల ప్రసాద్ అన్నారు. మం డలంలోని నర్సిపురం గ్రామంలో ఫ్యామిలి ఫిజీషి యన్ విధానంలో 67 మంది రోగులకు శనివారం వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యామిలీ ఫిజీషియన్ విధా నంలో ప్రతి పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యాధికారులు నియమితులయ్యారన్నారు. ఒకరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరొకరు ప్రజల వద్దకు వెళ్లి వైద్య సేవలు అందిస్తారన్నారు. గ్రామాల్లో మం చాన పడి ఉన్న వృద్ధులు, గర్భిణులు, బాలింతల ఇళ్ల వద్దే వైద్యసేవలు అందించినట్లు తెలిపారు. గ్రామాల్లో దాదాపు 13 రకాల వైద్య సేవలు అంది స్తున్నామన్నారు. ఎనిమిది రకాల రక్త పరీక్షలు నిర్వహించి రోగులకు నెలకు సరిపడా మందులను ఉచితంగా అందిస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో నెలకు రెండుసార్లు వైద్య శిబిరం నిర్వహిస్తున్నామ న్నారు. వైద్య సిబ్బంది, 104 వాహన సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు



మాట్లాడుతున్న పబ్లిక్ హెల్త్ ఎస్ఈ గణపతిరావు

సాలూరు: వేసవి నేపథ్యంలో ప్రజలకు తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పబ్లిక్ హెల్త్ ఎస్ఈ గణపతిరావు తెలిపారు. శనివారం పట్టణానికి వచ్చిన ఆయన స్థానిక కాకులతోట వద్ద మంచినీటి సరఫరా చేసే ప్రాంతాన్ని ఆయన పరి శీలించారు. నీటిని శుద్ధి చేయడంతో పాటు ప్రజ లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముం దస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ సంద ర్భంగా పలు సూచనలు చేశారు. ఆయన వెంట డీఈ శ్రీరామ్మూర్తి తదితరులు ఉన్నారు.

వృద్ధులకు నేత్ర పరీక్షలు



నేత్ర వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు నగేష్‌రెడ్డి

పార్వతీపురం టౌన్:

ఆరోగ్య సురక్షతో వృద్ధులకు నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కంటి వెలుగు నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి తెలిపారు. పార్వతీపురం మం డలం లక్ష్మీనారాయణపురంలో శనివారం నిర్వహిం చిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో నేత్ర వైద్య పరీక్ష లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నేత్ర పరీక్షల్లో నలుగురికి అంతర కుసుమం, 14 మందికి దృష్టి దోషం ఉన్నట్లు గుర్తిం చినట్లు తెలిపారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో శస్త్ర చికిత్సలు నిర్వహిస్తా మని, అలాగే దృష్టి దోషం ఉన్న వారికి ఉచితంగా త్వరలో కళ్లజోళ్లు అందిస్తామని తెలిపారు. సాధా రణ వ్యాధులకు మందులతో చికిత్స అందించినట్లు తెలిపారు. కంటి వైద్య సహాయకులు ఉమా మహేశ్వరి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఆరోగ్య పర్యవేక్షకులు విజయ తదితరులు పాల్గొన్నారు.

ఓటు వినియోగంపై అవగాహన



లక్ష్మీనారాయణపురం గ్రామంలో స్వీప్ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

పార్వతీపురం టౌన్:

ఓటర్లు తమ ఓటు వినియోగంపై అవగా హన తప్పనిసరిగా కలిగి ఉండాలని రెవెన్యూ ఇన్ స్పెక్టర్ రామకృష్ణ కోరారు. మండలంలోని లక్ష్మీనా రాయణపురం గ్రామంలో వెలుగు సిబ్బందితో కలసి స్వీప్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేం ద్రాలను సందర్శించారు. ఈ మేరకు క్రమం తప్ప కుండా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రిసైడింగ్ అధికారులకు సహాయ ప్రిసైడింగ్ అధికారులకు వివరించడం జరిగింద న్నారు. అలాగే గ్రామ పెద్దలు, బూత్ లెవెల్ అధి కారులకు, సచివాలయ సిబ్బందికి వివరిస్తూ వీరం దరితో గ్రామాల్లోని అవగాహన ర్యాలీని నిర్వహిం చడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడండి



మాట్లాడుతున్న మండల ప్రతేకాధికారి సూర్యచంద్రరావు

బాడంగి: వేసవిలో గ్రామీణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి సూర్యచంద్రరావు అధికా రులకు సూచించారు. మండల పరిషత్ కార్యాయం లో శనివారం ఆయన మాట్లాడుతూ.. పాడైన తాగునీటి బోర్లు, రక్షితనీటి పథకాలు, మోటార్లను గుర్తించి వెంటనే బాగుచేయించాలన్నారు. వడదె బ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఎండ తీవ్రత పెరగకముందే రైతులు, వ్యవసాయ కూలీలు, ఉపాధి వేతనదారులు ఇళ్లకు చేరుకునేలా చూడాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పనుల వద్ద టెంట్లు, తాగునీరు, ప్రథమ చికిత్స కిట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎంపీడీఓ అంజనేయులు, ఈఓపీఆర్డీ సూర్యనారాయణ పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగుల సాయం



మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న ఎంపీడీఓ మధుసూదనరావు

తెర్లాం: ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన సుం దరాడ గ్రామ సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ ఉప్పాడ శ్రీకాంత్ కుటుంబానికి పంచాయతీ కార్యద ర్శులు, సచివాలయ ఉద్యోగులు అండగా నిలి చారు. పంచాయతీ కార్యదర్శులు, మండలంలోని అన్ని సచివాలయాల ఉద్యోగులు కలిసి రూ.లక్షా 15వేలు సేకరించి ఆ మొత్తాన్ని ఎంపీడీఓ బి.మధు సూదనరావు చేతులమీదుగా శనివారం ఉద్దవో లులోని ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు.